విడిపత్రిక అణ్ణార. Reg. No. 1118

ఆంధ్రపత్రిక

మద్రాసు

Founder : K. NAGESWARA RAO

VOL. 30. ANDHRA PATRIKA, MADRAS. MONDAY, 7-2-1944 No. 259

నాయకుల విడుదలగూర్చి ఇండియాఆఫీసులోఆలోచన

ఇండియా పునరుద్ధరణకు ఉపసంఘనియామకం

లండన్ పార్లమెంటుసభ్యుల ఆదుర్దా ఫలితం

లండను, ఫిబ్రవరి 5 —

ఇండియాలో రాజకీయపరిస్థితులు క్షీణించుచున్న వని ఆదుర్దాపడుచున్న పార్లమెంటు సభ్యులకు ఇండియాకార్యాలయం తలపెట్టిన ముఖ్యమగు అభివృద్ధి సూచనలు పేర్కొనబడుచున్న వని, డెయిలీ వర్కరు పత్రిక రాజ్యాంగ విలేఖరి వ్రాసెను.

అందు మొదటిది జైళ్లలోనున్న కాంగ్రెసు నాయకులను గూర్చి కొద్దివారాలలో పునర్విచారణ చేయుట. 6 నెలలకు మించి జైళ్లలో నున్న రాజకీయఖైదీ లందరిని గూర్చి విచారించాలని అపుడే ఉత్తరువు చేయబడినది.

రెండోది, దేశంయొక్క భావిఆర్థికపునరుద్ధరణను గూర్చిన విచారణ జరుపుటకు భారతీయులు ఆంగ్లేయులు గల ఒక సంఘం త్వరలో ఇండియాకు వెళ్లును. అందున్న భారతీయ సభ్యులు వ్యవసాయం, పరిశ్రమల గూర్చి విచారింతురు, ఆంగ్లేయ సభ్యులు ఆరోగ్య విషయములు చర్చింతురు.

ఈ సూచనల గూర్చి ఇండియా కార్యాలయంవారు ఏమీరూఢిగ చెప్పటలేదుకాని, యిబ్రిటిషు ప్రభుత్వంవారు గావించిన సూచనలేయని పార్లమెంటు సభ్యులందరు నమ్ముచున్నారు. (ప్ర. వి)

తుంగభద్ర నీటిపంపకం తగాదా

పరిష్కారానికి ఇండియాప్రభుత్వ ప్రయత్నం

ఆర్బిట్రేటర్ నియామకమై ఆలోచనలు

మద్రాస్, హైదరాబాద్ ప్రభుత్వ ప్రతినిధుల సమావేశ పర్యటకు ఢిల్లీలో ఏర్పాట్లు

(స్వకీయ విలేఖరి)

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5—

తుంగభద్ర నీటిపంపకం విషయమై సంప్రదింపులకు మద్రాసు, హైదరాబాద్ ప్రభుత్వ ప్రతినిధులను ఇండియా గవర్నమెంటు పిలిపిస్తుందని తెలియవచ్చింది.

గతమాసం మద్రాసు, నైజాం ప్రభుత్వముల ప్రతినిధులుకలిసి నీటిపంపకం విషయమైన అగ్రిమెంటు షరతులను చర్చించిరి. కాంగ్రెసు హయాంలో 6 ఏండ్లనాడు ఈ రెండు ప్రభుత్వాలకూ అగ్రిమెంటు కుదిరింది.

కాని అగ్రిమెంటులోని షరతుల అర్థం చెప్పకోవటం విషయమై వివాదం కొంతవచ్చింది.

మధ్యవర్తి పరిష్కారానికి ఉభయ ప్రభుత్వములు ఒడంబడుతనని అంటున్నారు. అగ్రిమెంటు తాత్పర్యాన్ని చక్కగా తెలియజేయ గలందులకు ఆర్బిట్రేటర్ నియామకం కూడా జరగవచ్చును.

డి ఫెన్సు వ్యయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4—

1943 నవంబరులో ఇండియాప్రభుత్వ ఆయ వ్యయ లెక్కలబట్టి యీ క్రింది వివరాలు తెలుస్తున్నవి. 1943-44 ఆర్థిక సంవత్సరపు మొదటి ఎనిమిది నెలలలో రక్షణ వ్యయము రూ. 83¼ కోట్లు మించెను. నిరుడు యిదేకాలమున ఈ వ్యయము రూ. 94½ కోట్లు అయియుండెను. డిఫెన్సు వ్యయ దాదాపు రూ. 27¼ కోట్లనుండి రూ. 148 కోట్లకు సివిలు వ్యయము సుమారు రూ 1¾ కోట్లు హెచ్చినది. రైల్వేల నుండి నికర ఆదాయం రూ 3 1/3 కోట్లును, పోస్టు టెలిగ్రాఫుల ఆదాయం రూ 2¾ కోట్లును ఎక్కువనుండెను.



జపాన్ రక్షణకు ప్రమాదం

మార్షల్ దీవుల ఆక్రమణ ఫలితము

టోకియో సైనిక వ్యాఖ్యాత అభిప్రాయము

ఫెరలు హార్బరు, ఫిబ్రవరి 5 —

క్వాజలీను, ఇబాయి, లోయి అనుమూడు మార్షలు దీవులను అమెరికాసేన లాక్రమించినట్లు అధికారిత్వ ప్రకటించబడెను. ఇబాయి క్వాజలీను అటోలునకు ఉత్తరంగా నుంది. శత్రునిరోధ ముండెను. (అటోలు అనగా మధ్య సముద్రంచుట్టు సేలగ్రీకం కణాకృతిగా నున్నలంక—ద్వీపకంకణం) లోయి ఇబాయికి ఉత్తరంగా నుంది. వీటపై ముందుగా మిత్రవిమానాలు విపరీతంగా బాంబులు వేసినవి.

రోయివిమానాశ్రయం

క్వాజలీను ద్వీపకంకణంలోని రోయి విమానాశ్రయమును అమెరికను లపుడే ఉపయోగిస్తున్నారని న్యూయార్కు రేడియో ప్రకటించెను. బుధవారం క్వాజలీను ఆక్రమించినపుడే, అడ్మిరలు చెస్టరు నిమిట్జిగారు, పసిఫికు సర్వసేనాధిపతి, యీవిమానాశ్రయం బాగయితే జపానునాకాకేంద్రమగు ట్రక్కుపై దాడిసేయుటకు ముఖ్యకేంద్రంగానుండి అమెరికనుల శక్తి హెచ్చునని, చెప్పియుండిరి. ట్రక్కునకు రోయికి 938 మైళ్లు.

జపాను భీతి

అమెరికాసేనలు మార్షల్సు దీవులలో ఒకమూల దిగుట, జపానులో బాగాలకు గూడ బెట్టెపుపోటులకు ప్రారంభంగా నెంచవచ్చని జపానువార్తాసంస్థ నాకాదమిలే ఖరి చెప్పెను.

జపానుసైనికవర్గాలందు, శత్రువులు నిజంగా జపాను సేలకు దిగుటకే ప్రారంభమని, యిది యీప్రాంతాలయిద్దరు త్వరగా ముగియుటకు సహాయకారిగా నుండు ననియు చెప్పకొనుచున్నారు. జపాను ముఖ్యరక్షణ శిబిరాలు మార్షల్సు, కరోలీన్స, ట్రక్కు, మరియానాలందు గలవు. వాటికి నేటిచర్య ముప్పని టోకియోలోని జర్మను వార్తాసంస్థ విలేఖరి వ్రాసెను.

ఎనివికు, మిలి, ఇనియకి, జలూటు ద్వీపకంకణములపైని యీవారం అమెరికా విమానాలు తీవ్రదాడులు జరిపినవి.

రోమ్‌లో ఆహారస్థితి విషమించినది

రోమ్, ఫిబ్రవరి 6

శనివారంరాత్రి, మామూలుగా ప్రసారింపబడుచున్న సంగీత కార్యక్రమాన్ని ఆపుజేసి రోమ్ రేడియో, "నగర మందలి ఆహారస్థితి విషమించింది. ఇకముందు ఆహార పదార్థములనస్లయి కావటం కష్టం. ఇకమీదట లందరికీ సమానపంపకం జరగటానికి గాను ప్రస్తుతం ఉన్న నిల్వను సరిచూచి జాగ్రత్తపడాలి" అనే రోమ్ గవర్నరు ప్రకటనను ప్రసారించింది.

పునర్నిర్మాణం కాదు నిర్మాణమే కావాలి

శ్రీ సర్కార్ సూచన

ప్రజాప్రభుత్వం వుంటే దారిద్ర్య నిర్మూలనం సుసాధ్యం కాదు"

ఢాకా, ఫిబ్రవరి 5.—

ఇండియాసమస్త పునర్నిర్మాణంకంటె అత్యవసరంగా నిర్మాణమేనని నేడు ఢాకా రేడియో స్టేషన్‌నుంచి మాజీ ఇండియా ప్రభుత్వ వాణిజ్యసభ్యులు శ్రీ నళినీరంజన్ సర్కార్‌గారు రేడియోప్రసంగంలో ప్రకటించిరి.

నిర్మాణాత్మకమైన పారిశ్రామికసంబంధమగు పనులను సెరవేరుస్తూ పోతే దేశం క్రమంగా బాగుపడుతుందని వారు అభిప్రాయపడిరి.

దేశంలో నూటికి 60 మంది దేశానికి ఆహారం సప్లయికోసం, పరిశ్రమలకు ముడిపదార్థాల సప్లయి కొఱకు కృషిచేస్తూ, జనాభాలో మిగతవారు ఇతర పదార్థోత్పత్తిలో, ప్రజాజీవనానికి అవసరమైన సేవలు చేయడంలో నిమగ్నమైతే, ప్రజలజీవన ప్రమాణం సంతృప్తికరంగా వుంటుందని సర్కార్‌గారు చెల్లడించేరి.

యుద్ధానంతరం ఏర్పడివుండే ప్రభుత్వంయొక్క సాహస, సామర్థ్యములపై, ప్రజలు ఉత్సాహంతో ఒకనూర్పు సహాయంపై దేశీయుల దారిద్ర్యాన్ని బాపే నిర్మాణాత్మకమైన కృషిసఫలతను ఆధారపడి వుంటుందని వారు నుడివిరి.

సంపూర్ణాధికారంగల ప్రజాప్రభుత్వం వున్నట్లయితే, సైనివివరించిన కార్యక్రమం సెరవేరడం దుస్సాధ్యం కాదని సర్కార్‌గారు అభిప్రాయపడిరి.

భారతదేశఅభివృద్ధి

యుద్ధానంతరం జరుగవలసిన పనులు

ప్రభుత్వ నిజేదిక తయారైనది

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3:—

యుద్ధానంతర కార్యక్రమమేమో వివరిస్తూ భారతప్రభుత్వంవారు గావింపదలచిన ప్రకటన అంతా సిద్ధంగా వుంది త్వరలోనే ప్రజాభిప్రాయానికై పంపబడుతుంది. బొంబాయి ప్రణాళికకు దీనికి వైరుధ్యం లేదు. ఒకదాని కొకటి సైడోదుగా నుండగలవు. కేంద్రప్రభుత్వంవారు సేకరించిన వివరాలు లెక్కలు ప్రభుత్వ ప్రకటనలో తెలుపుతారు- రైలుమార్గాలు, రవాణా మార్గాలు నాగపూరురోడ్డు ఇంజనీర్ల సమావేశ నివేదిక వ్యవసాయం. చేపల పరిశ్రమ, అడవుల పెంపకం, విద్యాపునర్నిర్మాణం విమాన ప్రయాణాభివృద్ధి మున్నగు నివేదికలు ఇంతవరకు సమకూర్చుకున్నారు. రాష్ట్రాలలో ఈ కార్యక్రమాచరణకు త్వరలో సన్నాహాలు చెయ్యటానికిన్ని, రకరు డెవలప్‌మెంటు ఆఫీసర్లను భారతప్రభుత్వంవారు నియమించదలచారు. విద్యుచ్ఛక్తి, ఇర్రిగేషను, వ్యవసాయ పరిశ్రమల వ్యాప్తికి పీఠ కృషిచేస్తారు.

పరిశ్రమల విచారణ సంఘం

పారిశ్రామికుల విచారణసంఘాన్ని నియమించే విషయం భారతప్రభుత్వంవారాలో చిస్తున్నారు- ఈలోపున డెవలప్‌మెంటు ఆఫీసర్లు తగిన లెక్కలను సేకరించగలరని, అని ముందు నియమింపబడే కమిషను వారికి ప్రయోజనకారిగా నుండగలదనీ తలచుచున్నారు.

బియ్యం, గోధుమ ధరల నిర్ణయం

దేశమంతటా గరిష్ఠ సమాన ప్రమాణధరలు నిర్ణయించటానికి ఈ నెలాఖరుకు భారతప్రభుత్వం బియ్యం గోధుమధరల కంట్రోలుకు భారతప్రభుత్వంవారు చర్య తీసుకుంటారు. గ్రికరీగారి అధ్యక్షతన ఈ నెలాఖరున సమావేశమయే ధాన్యంధరల నిర్ణయ సంఘంవారు సమావేశంలోనే ఈ నిర్ణయం జరుగుతుంది. బియ్యం, గోధుమ పంటల సందర్శన, పంజాబు సింధు రాష్ట్రాలలోని పరిస్థితుల నాలోచించి ధరలవిషయంలో ఒక అగ్రిమెంటుకు రావటానికి ప్రయత్నిస్తారు. పేనల్‌వారు పంపిన రిపోర్టుపై ఆహారశాఖవారు రాష్ట్రాలను ఫలాని ధరలు నిర్ణయించవలసిందిగ కోరుతారు మీటింగుకు పూర్వం గ్రికరీగారు పంజాబులోని ధాన్యకేంద్రాలను సందర్శిస్తారు.

పోలెండులో సోవియట్ సేనల అఖండవిజయం

రోవ్నో, లక్ నగరములు రష్యాను వశమైనవి

నికోపోలువద్ద నాజీసేనలకు ఒత్తిడి

మాస్కో, ఫిబ్రవరి 5 —

పోలెండులో ప్రవేశించి ముందుకు చొచ్చుకొని పోవుచున్న రష్యనుసేనలు (1) రోవ్నో, (2) లక్ అను రెండు పట్టణములను ముట్టడించి ఆక్రమించుకొనెను. జ్నోబూనో అనే రైల్వేజంక్షనుకూడా రష్యను వశమైనది. రోవ్నోయున్ను లక్‌యున్ను రష్యనుసేనలచే ఆక్రమింపబడెనో ఆరష్యనుసేనలు గౌరవసూచకముగా ఆ పట్టణములపేర్లతో పిలవబడును. ఈ విజయగౌరవార్థంగా మాస్కో నగరమందు ఫిబ్రవరి 5 వ తేదీరాత్రి 9 గం॥ లకు 224 సారంగులు 20 పర్యాయములు కాల్పబడునని స్టాలిను ప్రకటించెను.

నీపరునదీవలయంలో యూక్రేనురంగములో ఒకలక్షు 20 వేల జర్మనుసైన్యం నలువైపుల ఆవరించిన రష్యను సేనలమధ్య చిక్కువడియున్నది. కానీపుప్రాంతంలో యీనాజీసేనకు దిగ్బంధనము జరిగినది. జనరలు కోనీవు అను రష్యనుసేనాని తన సైన్యమును త్రిభుజాకారంగా వున్న కానీపులోనికి ముందుకు నడిపించుచు జర్మనుసేనను సంహరిస్తున్నాడు. ఈ వలయంలో చిక్కువడిన జర్మనుసేనానులు తమ సేనలకు మందుగుండుసామగ్రి అయిపోవుచున్నదనిన్నీ అందువల్ల చాలా దురవస్థలో ఉన్నదనిన్నీ నిస్తంత్రీవార్త యొకటి జర్మను సైనికశాఖాధికారులకు పంపుకొన్నారు. ఆ నిస్తంత్రీవార్తను రష్యనులుకూడా ఆకర్షించి విన్నారు. జర్మనులు బంధింపబడిన ప్రాంతంలో జర్మనుసేనలకు సామగ్రులను సప్లయిచేయుచున్న జర్మను రవాణావిమానాలు విశేషంగా రష్యను డైవుబాంబర్లచే ధ్వంసం చేయబడెను. పారిపోవుచున్న జర్మనులు బూట్సులు విప్పివేసి తమ సామానులను ఎక్కడివక్కడ విడిచిపెట్టి పారిపోతున్నారు.

ఇదేవిధంగా రష్యా ఉత్తరప్రాంతంలో లూగావద్దకూడా గొప్ప జర్మనుసేన బంధింపబడుచున్నది. రష్యనుసేన క్రమక్రమంగా ముట్టడి పూర్తిచేసి లూగావద్ద దిగ్బంధనం పూర్తిచేయుచున్నది.

విశాఖపట్నంప్రాంతాల బాంబులు

వాదరాస, ఫిబ్రవరి 6 —

ప్రభుత్వంవారు యిట్లు ప్రకటించుచున్నారు:—

"విశాఖపట్నం ప్రాంతాన శత్రువిమానం ఫిబ్రవరి 4-వ తేది రాత్రి కొద్దిబాంబులు వేసెను. ఏమీ నష్టంకలుగ లేదు. జనహాని ఏమీలేదు."

మాంగ్డాప్రాంతంలో విమానయుద్ధం

ఆరఖాన్ రంగంలో మిత్రసేనల పురోగమనం

చిండ్విన్ లోయలో జపాన్ ఉపసంహారణ

ఢిల్లీ, ఫిబ్రవరి 8 —

చిండ్విను ఉత్తరలోయయందు 3 వ తేదీన మనసేనలు టామానకు 20 మైళ్లు ఆగ్నేయంగా నున్న ఒక గ్రామమును ఎట్టి నిరోధం లేకుండా ఆక్రమించిన వని ప్రకటించబడెను. కొంచెదూరంలో శత్రువులు దాగి అపుడప్పుడు గుండ్లు ప్రేల్చు చుండిరి- వారిలో పెక్కండ్రు చంపబడిరి. మనకు నష్టం చాల తక్కువ.

కలడాను ప్రాంతమునందు మన గస్తీ సేనలు శత్రువును కలుసుకొనేసరికి శత్రుసేనలు పారిపోయినవి.

తయటుకాను ప్రాంతములందు జపాను శిబిరముపై 4-వ తేదీన రాయలు విమానాలు బాంబులు, మిషినుగన్ను ప్రేల్చినవి.

మాంగ్డాప్రాంతములందు ఆరఖానురంగమున రాయలు విమానాలు శత్రువిమానాలను ఎదుర్కొని రెండింటిని పడకొట్టినవి. మనకు నష్టంలేదు.

4 వ తేదీ రాత్రి హోమో, ఆరగ్‌బను విమానాశ్రయములపై (మాండలేకు 90 మైళ్లు దక్షిణం) బాంబులు వేయబడెను. దిగువ విమానమార్గాలందు మంట లగుపడెను.

3 వ తేదీ అమెరికా విమానాలు హూతవంగులోయపై దాడి చేసినవి. మనివెటు నందు సాంఖావద్దనున్న పెద్ద జపాను సైనిక శిబిరంపై పూర్తిగా కంబళీ కప్పినట్లు బాంబులు పడవేసి, మరఫిరంగులు ప్రేల్చిరి.

ఇంకో విమానాలజట్టు కిమినుయనుచేరువ సేనలపై బాంబులు వేసెను.

దగ్గరవిమానమార్గాలు

కైరో, ఫిబ్రవరి 5 —

చీనా - దక్షిణ అమెరికాల మధ్యను, మాస్కో-కెపుటవునులమధ్యను విమానమార్గాలు యేర్పరచుటకు క్రొత్త పెద్ద విమానాశ్రయాలను స్థాపించు యేర్పాటులు జరుగుచున్నవి- ఈ ఆశ్రయాలు 8 వ సేన దాడి చేసిన ఎడారిమార్గాల ననుసరించియుండును.



పర్షియాలో అమెరికను కంపెనీ

కిరసనాయిలు గనులకు 16 కోట్ల డాలర్లు పెట్టుబడి

వాషింగ్‌టన్, ఫిబ్రవరి 5 —

అమెరికా స్వదేశాంగశాఖా కార్యదర్శి యగు హెర్రాల్డు ఇక్సుగారు రిట్లు చెప్పిరి :— పరిషియాలోని కిరసనాయిలు గనులనుండి మధ్యధరాసముద్రతీరమువరకు కిరసనాయిలును తూములనుండా సప్లయిచేయుటకు 18 కోట్ల డాలర్లు మొదలుకొని 16½ కోట్ల డాలర్లవరకు ద్రవ్యమును పెట్టుబడిపెట్టి ఒక అమెరికను వ్యాపారసంస్థను ఏర్పాటు చేయడమైనది. ఇందువల్ల అమెరికనుసేనకు 100 కోట్ల గేలనులూనె సప్లయి కాగలదు. ఈపెట్రోలియంరిజర్వు కార్పొరేషనుకు ఇక్సుగారు ప్రెసిడెంటుగా నున్నారు.

పరిషియను గల్ఫు ఆయిల్ కార్పొరేషనుకున్నూ అరేబియను అమెరికను ఆయిల్ కంపెనీకిన్ని ఒక ఒడంబడిక ఏర్పడింది.

వెండెల్ విల్కీ - కర్నల్ మెక్ కార్మిక్ పోటీ

అమెరికన్ అధ్యక్షపదవికి

చికాగో, ఫిబ్రవరి 5

వెండెల్‌విల్కీ సవాల్ అంగీకరించి కర్నల్‌మెక్ కార్మిక్ పేరును ప్రెసిడెంటు పోటీకి రిపబ్లికన్ పార్టీలో ఒక బృందం సూచించింది.

ఇల్లినాయ్ రాష్ట్రంలో రిపబ్లికన్ పార్టీలో ఉభయులకు ఇక వాదు ప్రారంభమవుతుంది. మెక్‌కార్మిక్‌తో వాదు వేసుకోవడంకంటే సంతోషప్రదమైన సంగతి మరొకటి లేదని విల్కీ అన్నాడు. ఆకర్షణలను అడుగవలసినవి చాలా వున్నవని చెప్పాడు.

విల్కీకూడా తన నామినేషన్ త్వరలో దాఖల్ చేస్తాడు. మెక్‌కార్మిక్ పక్షాన నామినేషన్ దాఖలైతే, మరుసటినాడే తన నామినేషన్ దాఖలైతే తీరుతుందని ఇది వరకు ప్రకటించివుండెను.

చర్చిలు దంపతులకు 20000 పౌనుల దానం

లండను, ఫిబ్రవరి 5:

సర్ హెన్రీ స్ట్రాకోషుగారు, సుప్రసిద్ధ ధనికులు, బ్యాంకు యజమానులు, ఇండియా మంత్రికి గౌరవ ఆర్థికసలహాదారుగా 1942 నుండి '43 అక్టోబరులో పనిపోవువరకు పని చేసిరి. వారు పనిపోవుసరికి 2,454,521 పౌనుల ఆస్తిగలదు. అందు 20,000 బ్రిటిషు ప్రధాని చర్చిలుగారికి, 10,000 జనరలు స్మట్సుకి, 5000 సైమనుప్రభువుకి, 250 బ్రెండినుబ్రాకనుగారికి, యిచ్చినట్లు మరణశాసనములో వ్రాసిరి.

హెల్సింకిని ఖాళీచేసే యోచన

స్టాక్‌హోము, ఫిబ్రవరి 4

ఫిన్లాండు ముఖ్య పట్టణమును హెల్సింకిని అవసర మగునపుడు ఖాళీచేయుటకు ఏర్పాట్లను ఫిన్నులు యోచించి యున్నారని అలెహాండాపత్రికా విలేఖరి యీదినం దెలిపెను.

ఢిల్లీలో అసెంబ్లీ మెంబర్ల అవస్థలు

పొయిలోకిబొగ్గులు, పొయిమీదకి బియ్యంలేవు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5 —

దేశంలో దైనందినావసరములు లభ్యం కాక ప్రజలుపడే అవస్థను గుర్తించి అసెంబ్లీలో ఆందోళన చేయడానికి వచ్చిన కేంద్ర శాసనసభ్యులకే అవస్థ వచ్చిపడింది. ఢిల్లీలో అన్నంలేక, అగ్గిలేక అమితబాధ పడవలసి వచ్చిం దని వారంటున్నారు.

ఆహారధాన్యాలు, బొగ్గు, కిరసనాయిల్, పంచదార, నూనె, తదితర నిత్యావసరములు దుర్లభమైపోయినవి- నిప్పు లేనికారణాన చలివిరితోనే గదులలోనే పరుండవలసి వచ్చింది. టెంపరేచర్ 40 డిగ్రీలు.

చాలామంది సభ్యులు హోటళ్లనుంచి అన్నం తెప్పించుకుని తిన్నారు సనాతన నిష్ఠలయిన కొందరికి అదీ కంటకమే. దీర్ఘదర్శియగు బెంగాల్‌నుంచి వచ్చిన ఒక సభ్యుడు, రోటే కొంత బొగ్గు స్టాకు తెచ్చుకున్నాడు. ఆ స్టాకు తీరా అయిపోయింది. ఇక ఏ అధికారులకు వ్రాసి కొత్తగా బొగ్గు సప్లయి పొందవచ్చునో ఆయనకు తెలియడం లేదు.

సభ్యులు అగ్గిపుల్లతో మొరపెట్టుకొన్నారని వినికిడి.

వైద్యనాథ బనర్జీయా, సి. నియోగిగారలు అజ్ఞప్తిపెంటు తీర్మానాలను ప్రతిపాదించబోతున్నారు.

రాజకీయ ఖైదీలను విడుదలచేయాలి

ప్రతిష్టంబనాపరిష్కారానికి అసెంబ్లీసభ్యునిసూచన

భారతశాసనసభలో ప్రతిపాదనకు తీర్మానాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5:—

శ్రీమతి సరోజినీ నెహ్రూపై ఆంక్ష, బెంగాల్ గవర్నర్‌గా కాసీనియా మరణం, మేజస్ట్రీట్ల బలవంతాన పలుతావులలో సేవింగ్స్ సర్టిఫికేట్ల విక్రయం అసెంబ్లీలో చర్చకు రానున్నవి- సభ్యులు తీర్మానములు ఉపపాదించగోరుతున్నారు-

డిటెన్యూలను విడిచిపెంచి రాజకీయప్రతిష్టంభనపరిష్కారానికి సహకరించ మని ప్రభుత్వాన్ని కోరుతూ లాల్‌చంద్ నవల్రాయిగారి చేరమన్న తీర్మానం మంగళవారంనాడు చర్చకు వస్తుంది-

టి. టి. కృష్ణమాచారిగారు పై తీర్మానానికి ఈవిధంగా సవరణను ప్రతిపాదించేరు ఇప్పటి కేంద్రశాసనసభలను రెంటినీ రద్దుచేసి, 1944 లో బడ్జెట్ చర్చ కాగానే, వాటికి కొత్తగా ఎన్నికలు జరగవలెను. అప్పుడు శాసనసభలలోని ముఖ్యమైన పక్షులన్నిటికి ప్రాతినిధ్యం కలిగిన విస్తృతమైన కార్యవర్గం కొత్తగా ఏర్పడవలెను దేశంలో ప్రతిష్టంభన పరిష్కారానికి అనుకూల వాతావరణం ఏర్పడవలెను గనక రాజకీయ నిర్బంధితులందరినీ విడిపించవలెను-

హెచ్చరిక

ఇదివరకు మాఖరం తరపున సమాస్తాగా యున్న మూర్ల నరసింహారావును ది 31-12-1943 తేదీ లగాయతు మానివేసినాము గనుక మాఖరంకు సంబంధించిన దాకీలు అతనికి యిచ్చుటగాని మరియే యితరదారులు వ్యవహారముగాని వ్యాపారసంబంధమగు లావాదేవీలుగాని మాఖరమునకుగాను అతనితో జరిగించేయడం అందుకు మేము జవాబుదారులము కానేరము

ఇట్లు

దేసు వీరభద్రయ్య ననమా కోటిరత్నం అందుకంపెనీ,

దెజవాడ. 4-2-1944

టెండరు

శుద్ధమయిన

వేరుశనగనూనె

ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్ నెలలలో నెలఒకటికి 1000 టన్నులు చొప్పున సప్లయిచేయుటకు

పేరుపొందిన మిల్లుదార్లు, మర్చంట్లనుండి టెండర్లు కావలయును.

(పూర్తి మొత్తమునకు టెండరు యివ్వజాలనిచో, నెలసరి కనీసము 100 టన్నులకు టెండరు యివ్వవచ్చును.)

అమ్మకపుదారుల స్టేషనునుంచి ఎఫ్.ఒ.ఆర్.కు సప్లయిచేయవలెను.

తక్కువ మొత్తపు టెండరు అంగీకరింపబడును.

పూర్తి వివరములకు క్రిందివారికి ఇంగ్లీషులో వ్రాయుడు.

THE VICTOR OIL CO., LTD.,

11, Clive Street, CALCUTTA.

సవరణ

ఆంధ్రపత్రికలో తే 29-1-44 దీ 2 వ పేజీ 1వ కాలంలోని వేలం ప్రకటనలో O S 58/36 అనిపడినది. O S 58/36 కు బదులు O S 55/36 అని చదువుకోవలెను.

సవరణ

ఆంధ్రపత్రికలో తే 26-1-44 దీ 2 వ పేజీ 1వ కాలంలో శ్రీకాకుళం సబుకోర్టు O S 46/39 E.P. 92/42 వేలం ప్రచురణలోని షోగట్టులో య 2-59 ట్లు గాక యని యున్నచోట య 12-59 ట్లు అనిన్నీ య1897-50ట్లు అనుటకుబదులు య1887-50 ట్లు అనిన్నీ చదువుకోవలెను.

నోటీసు

నేషనల్ ఇండియన్ లైఫ్ ఇన్సూరెన్సు కంపెనీ, లిమిటెడ్.

శ్రీ రాజా డి. వి. అప్పారావు బహదూర్‌వారి జీవితమున్నూ నాకంగిన నెం. 49692 WE పై పాలిసీయొక్క పాలిసీయనియు, యీ తేదీలనాయకు నెలదినములలోగా మూడు వెట్టి అక్షేపణలు చేసనిచో డూప్లికేట్ పాలిసీ జారీ చేయబడునని యిందు మూలమున తెలియపరచడమైనది.

తేది కలకత్తా 7-2-44. } ఎస్. పి. బోస్. మేనేజరు.

బహిష్టు "రుతుప్రవ రక్షి" ఒక్కదినములో గుణకరిచి, ఋతుస్రావమును యథాప్రకారం చక్కబరచును. బరీదు రు 2/8 పోస్టేజి అ.12. "నర్సుబోధ" "పర్సుల" శాస్త్రమునకు రు 3 కాళ్ళాబిరకం రు 1-8 పోస్టేజి అ.12. Kaviraj R. CHAKRAVORTY. (A. P. M.) 24, Debendra Ghose Road, Calcutta.

ముఖ్య గమనింపు

ఆనందసుధ:- బలహీనతకు, అందువలన కలిగిన సమస్తవ్యాధులకు 8 బా॥ రు. 2/8

సుధాకస్తూరివటి:- అజీర్ణము, జ్వరము మొ॥ వ్యాధులకు 50మా॥ అ. 8

ఆరోగ్యసుధ:- సమస్త దేహ వ్యాధులకు 60 మా॥ రు. 4

స్త్రీసుధ:- స్త్రీల సమస్తవ్యాధులకు 60 మా॥ రు. 3

భృంగామలకతైలం:- సమస్త కేశవ్యాధులకు 4 బా॥ రు. 1

మాదీఫలరసాయనం:- సమస్త వైశ్యవ్యాధులకు 4 బా॥ రు. 1

పై మందులు ఆంధ్రదేశమంతా విరివిగా నమ్మబడియున్నవి. మా వద్ద యింకను 250 రకముల మందులు కలవు.

డా॥ శ్రీపాదకృష్ణమూర్తిశాస్త్రి & సన్సు రాజమండ్రి (M. S. M. Ry.)

గొప్పరకం గడియారాలు

జాయల్ అండ్ లివర్ ఫిట్టింగు స్వీస్ తయారింపు. వేళ సరిగా చూపును. 3 సంవత్సరాలు గ్యారంటీ. క్రమబద్ధంకేసు. గుండ్రనివి రేకు గలవి రకము లేతగడియారము రూ. 14-8. మేలురకము రూ 16-8. స్త్రీలవైజు రూ 18. రోల్డు గోల్డు రూ 22. క్వార్టర్ అవర్ రూ 25. మేలురకం రూ 30. రోల్డుగోల్డు 10 సం॥ రూ 35. మేలురకం రూ 38. పోస్టేజి అ 10 వేరు. ఏ 2 గడియారాలైన ఉచితము. స్టాకులోనున్నంతవరకుమాత్రమే ఉచితము. స్టాకులోనున్నంతవరకుమాత్రమే ఉచితము. స్టాకులోనున్నంతవరకుమాత్రమే ఉచితము. స్టాకులోనున్నంతవరకుమాత్రమే ఉచితము.

H. DAVID & Co., (A. M.) Past Box No, 11424, Calcutta.

మత్తే ఉపయోగించి మవారియాను పోగాకు కావాడు

కేసర్ కలియని గ్యారంటీ మందు

40 ఏండ్లనుండి ప్రసిద్ధి గాంచినది ఒక్క మోతాదుకే గుణము.

శాంపిల్ ప్యాకెట్ రూ 2/0 40 మాత్రలపెట్టె 1-8 మలేరియాకు బెజవాడ మత్రాస్ ఒక్క ఆరుణా. ప్రత్యేక ప్రదేశాలు ఏలా దారుకీ, లిప్టికేక్ వజీరుటులు కావలెను

ప్రేమలేఖలు

(మూడు భాగములు)

ఇందులో గగుర్పాటు గలిగించు 24 ప్రేమ లేఖలు కలవు. తప్పక చదువదగినవి. ఖరీదు రు 3/-లు. ఒకనెలవరకు తగ్గింపు ధర పోస్టేజీకా రు 2/- లు.

ఉచితము: దీనితోపాటు, మంచి అందకత్తెల ఫోటోలెట్టు ఒకటి ఉచితముగా పంపబడును. 4(2-69)

KARTAR SINGH ATISH, 2, Lal Chawk, Lahore.

GRIPE-COL

గ్రైపుకాల్

బిడ్డలకు వచ్చు కడుపునొప్పి, పులబట్టడము, అతీసారి, కడుపుబ్బరము, పాలుగుడు మొదలైన వ్యాధులను నివారణచేయును. ఆరోగ్యమైన బిడ్డలకు యిచ్చిన మైన్యాధులను రానీయక కాపాడును.

THE EASTERN DRUG CO., Masulipatam.

కట్టెల రేషనింగు

ప్రతికుటుంబానికి 2 గుండ్లు తక్కువ లేదు

మద్రాసు, ఫిబ్రవరి 6:—

మదరాసుప్రభుత్వంవారు యిట్లు ప్రకటించుచున్నారు:—

1939 సం॥న మదరాసులోనికి దిగుమతియైన వంటచెరుకు నెలకు సుమారున ఒక కుటుంబానికి 3 గుండ్లు చొ॥న సరిపోయినట్లు లెక్కలు తెలుపుచున్నవి. కొందరింతకన్న యెక్కువ వాడియుండవచ్చు. కాని యిది సగటులెక్క. యుద్ధపరిస్థితులు మనుపరించి యిపుడు యింకను దిగుమతి తగ్గిపోయినది. అయినను నెలకు ఒకకుటుంబానికి 2 గుండ్లు సరకు సప్లయిచేయుటకు తగిన సరకు నిలువచేయ ప్రభుత్వంవారు ప్రయత్నించుచున్నారు.

ప్రభుత్వంవారు యిపుడు తలపెట్టిన రేషనింగుస్కీము ఉద్యోగులు ఉద్యోగేతరులు కలసి ఆలోచించి, అందరికి సరిసమానంగా కట్టెను తగ్గించుటకు ఉద్దేశింపబడినది. మనవ్యుల సంఖ్యనుబట్టికాక, ఆదాయాన్ని బట్టి తరగతులుగ విభజించి నిర్ణయించిరి. కనుక 20 గుండ్లు వాడేవారు 10 తోను, 10 వారు 5 తోను అట్లా కావలసినదానిలో సగంతో తృప్తిపడాలి. ప్రొత్తి రేషనింగు పద్ధతి అమలు జరిగేలోపున ప్రజలకు చాల యిబ్బంది కలుగునని తెలిసి తాత్కాలికరేషనింగు పద్ధతి ఒకటి, పేదవారికి గొప్పవారికి అందరికి కుటుంబానికి నెలకు 2 గుండ్లు చొప్పున యిచ్చుటకు తగిన సరకుంది. కనుక రేషనింగు స్కీముప్రకారం వ్యత్యాసములతో అట్లే ప్రస్తుతం జరుగబడును. రేషనింగుస్కీము ప్రొత్తిగ అమలుజరుపునంతవరకు, అన్ని కుటుంబాలకు ఒకేరీతి యివ్వబడును, ఆదాయం లెక్కలు గమనింపబడవు.

కనీస పరిమితినిర్ణయించిన తరగతులవారికి ఏప్రిలునుండి ఇంకోగుండు అధికంగా ఇచ్చుటకు వీలుండును. అపుడు క్రొత్తతోటలు కొట్టుట ప్రారంభమగును.

అడవులనుండి వచ్చుసరకు ముందు సివిలుప్రజలకు, తరువాత డిఫెన్సుసర్వీసులకు, రైల్వేలకు, యుద్ధకృషిచేయు ఫాక్టరీలకు పంచాలని ప్రభుత్వంవారపుడే ఉత్తరువు చేసిరి.

6 తేదీనుండి సప్లయి

రాయపేట, ట్రిప్లికేను, చేపాకు, పెరంబూరు, ఉత్తర మాడ్రాసులందు 6 వ తేదీని, పెరియమెట్టు, కీల్పాకు, దక్షిణమాడ్రాసియి, రాయపురం, వాకలిపేట, తండయారుపేటలయందు 7 తేదీన, జార్జిటవును, ఎగ్మూరు, మైలాపూరులందు 8 తేదీన కర్ర లిచ్చుట ప్రారంభ మగును.

స్ట్రాతీగారి వివరణము

సర్ డి. ఎన్. స్ట్రాతీ, గవర్నరుగారి ఆర్డ్వైజరుగారు నిన్నసాయంకాలం రనడె హాలులో ఉపన్యసించుచు, మదరాసు నగరానికి 10,000 టన్నుల కర్రలు దిగుమతియైన వనియు, అవి కుటుంబానికి నెలకు 2 గుండ్లు చొ॥న సరిపోవుననియు, కార్డు చూపినవా రందరికి, గొప్పవారికి దీనవారికి వారానికి ½ గుండు యివ్వబడు ననియు తెలిపిరి.

ఫిబ్రవరి 13 వ తేదీవరకు మొదటివారం యొక్క కట్టెల రేషను దుకాణములందు లభించునని సివిలుసప్లయిసు కమిషనరు ప్రకటించిరి.

* * *

మదరాసులో ఏర్పాటుచేసిన కర్రల రేషనింగు ఆదాయమును బట్టి నిర్ణయించుట బాగు లేదనియు, వారాని కొకసారి కొనాలని నిర్ణయించుట సరిగా లేదనియు, ప్రతి కుటుంబానికి కనీసం 3 గుండ్లు కట్టెల రేషనింగు యిచ్చించాలనియు, ఇంటికి చేరువగ నుండు డిపోలో కొనుటకు అవకాశ మిచ్చించాలనియు, కోరుచు ఒక తీర్మానమును కార్పొరేషను సభలో ప్రతిపాదింప 12 గురు సభ్యులు రిక్విజను పంపిరి.

బొంబాయి ఆంధ్రులకు బెజవాడ సన్మానం

బెజవాడ, ఫిబ్రవరి 5:—

బొంబాయి ఆంధ్రమహాసభాధ్యక్షులగు శ్రీ. హనుమంతరావుగారును, రాయలసీమ నిధి బొంబాయిసంఘకార్యదర్శియగు చాపలి నాగేశ్వరరావుగారును, నిన్న రామమోహన గ్రంథాలయంలోలో బహిరంగసభయందు సన్మానింపబడిరి. రాయలసీమ కరువు నివారణకు వారు బొంబాయిలో చేసిన కృషిని కొనియాడుచు, ఆంధ్రులతరఫున కృతజ్ఞత చెప్పుచు పలువురు ఉపన్యసించిరి. వారుభయులును ఉచితరీతిని బదులు చెప్పిరి.

అమెరికను యుద్ధ ఫ్యాక్టరీలలో సమ్మె

న్యూయార్కు, ఫిబ్రవరి 5:—

అమెరికాలోని ఫిలాడెల్ఫియాలో యుద్ధ సామగ్రుల తయారుచేయునట్టి 8 ఫ్యాక్టరీలలో సమ్మె జరుగుచున్నది. వారిలో దేవ్వరులైన విద్యావంతులైన 20 వేల మంది యంత్రకారులు కలరు. పనివాండ్లు తిరిగి పనిలోనికి రానియెడల దండింపబడుదురని యుద్ధ కార్మికశాఖ మంత్రి ప్రకటించెను.

శ్రీ వెంకటరంగయ్య విరమింపు

ఆంధ్ర విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు జవాబు

మామిడిపూడి వెంకట రంగయ్యగారి వుద్యోగము పొడిగించుటవిషయమై మీ పత్రికలో 30-1-44 తేదీని 2-2-44 తేదీని 3-2-44 తేదీని వ్రాసినసంగతులను గురించి వారోపకారములకు తెగుట నాకు యిష్టము లేదు. నేను కొన్ని సంగతులు భారబాట్లు వుండి వున్నందున యీ లేఖ వ్రాయవలసి వచ్చినది.

మీ 30-1-44 తేదీ పత్రికలో మీ విలేఖరి నన్ను మద్రాసులో కలుసుకొని వ్రాసిన యంశములు సరిగా లేవు. మల్లాది సూర్యనారాయణశాస్త్రి, సీతారామశాస్త్రి గార్లన వుద్యోగము పొడిగించెదమను మరతులతో తీసుకున్నామని నేను చెప్పియుండలేదు. వకరిని గవర్నమెంటు సర్వీసులోనుండి వకరిని మద్రాసు యూనివర్సిటీ సర్వీసులో నుండి తీసుకున్నారనిన్ని, యెందువలన వారి వుద్యోగములు పొడిగించినారో నేను రికార్డు చూపినటే చెప్పుటకు అవకాశము లేదని చెప్పినాను. మీ విలేఖరి వ్రాసిన ప్రకారం నేను చెప్పియుండలేదు.

వెంకటరంగయ్యగారు 2 వ ఫిబ్రవరితేదీ పత్రికలో వ్రాసినట్లు నేను 3 రోజులు పొడిగించుట నాకు ప్రేయనివప్పుకొనుచున్నాను. వారు పొడిగించవలసినదని కోరుట వారికి గౌరవము కానప్పుడు విశ్వకళాపరిషత్తువారు వకవేళ రూల్సులో అవకాశము వుండి వెంకటరంగయ్యగారు అడగకుండా పొడిగిస్తే వెంకటరంగయ్యగారు నేను మిమ్మున పొడిగించమని అడగలేదు, నేను అంగీకరించను అని వారు వ్రాస్తే విశ్వకళాపరిషత్తు వారికి గౌరవమా?

గవర్నమెంటుసర్వీసులో పొడిగించవలసిన దని వుద్యోగస్థులు కోరుతారని అందుపైన ఆలోచించబడునని నేను విన్నాను. అది పొరబాటు కావచ్చును. నిబంధనలు మార్చుటకు సెనెటువారికే అధికారం వుందని నేను చెప్పియుండలేదు. అది విలేఖరి 2 వ పొరబాటు.

పరిషత్తులో మరికొంతకాలము వుండుటకు అర్హుడన్నమాట విశ్వకళాపరిషత్తు వారు స్వంతముగా గుర్తించవలసియుండినది, అని వెంకటరంగయ్యగారు వ్రాసినారు వారు యేపద్ధతులమీద వుద్యోగములో ప్రవేశించినారో ఆ సంగతి వారు గుర్తించవలసియున్నది.

మీ పత్రిక 3 వ తేదీ ప్రధానవ్యాసములోని సంగతులకు ప్రత్యేకసమాధానము అవసరంలేదు. విద్యార్థులకు సరిఅయిన యేర్పాట్లుచేసి విశ్వకళాపరిషత్తువారు వారి బాధ్యత నిర్వహించివున్నారు. ఇట్లు,

కాకినాడ, 4-2-44. } లక్కరాజుసుబ్బారావు.

[శ్రీ లక్కరాజు సుబ్బారావుగారు, వారమురోజులు గడచినతరువాత, వారి వాదము నితరులు విమర్శించిన పిమ్మట, గత 30 వ తేదిన మావిలేఖరితో తెల్పిన విషయములనుగురించి పై ప్రకటన చేసినారు. ఈవిషయమై తిరిగి మావిలేఖరిని ప్రశ్నింపగా, తాను సుబ్బారావుగారు చెప్పినవిషయములనే నివేదించితిననియూ, 30 వ తేదీ తెల్పినవిషయములను మించి చెప్పుటకు మరేమీ లేదనిన్నీ వ్రాసినాడు.

8 వ తేదీ సంపాదకీయమునుగురించి వ్రాస్తూ "విద్యార్థులకు సరియైన ఏర్పాట్లుచేసి విశ్వకళాపరిషత్తువారు తమ బాధ్యతను నిర్వహించివున్నారు" అని వ్రాస్తున్నారు. ఆ ఏర్పాట్లు ఎట్టివో వారు వివరించియుండలేదు. వివరములు తెలిపి ప్రజాభిమానము తృప్తిపరుపవలసిన బాధ్యత ఉపాధ్యక్షులపై నున్నది. బాధ్యతానిర్వహణం ఇంకనూ జరుగవలసియున్నది.

—సంపాదకుడు ఆం॥ ప॥]

ఒరిస్సా తీరంమీద శత్రువిమానం

పూర్తివివరాలు తెలియవు

కటక్, ఫిబ్రవరి 6:—

మొన్న ఉదయం శత్రువిమానం ఒకటి ఒరిస్సాతీరంపై జరిపిన దాడినిగురించి కొత్త వివరము లేమీ ఇంకను తెలియలేదు.

ఆ విమానం 4 వ తేదీ వేకువజామున ఒరిస్సాతీరాన్ని సమీపించింది. అక్కడక్కడ కొన్ని బాంబులను మార్రం వేసింది. వేసిన బాంబులసంఖ్య స్వల్పం. ఎవరికీ దెబ్బలు తగలటంగాని ప్రాణనష్టంగాని జరుగలేదు. అని ప్రభుత్వంవారింత వరకు గావించిన ప్రకటనలో పేర్కొంటారు.

5000 గజాలలోపు తానుముక్కలు

చిన్న తానుక్కలను నుండు తాను సప్లయి చేయుటకు 5000 గజాలలోపువరకు నిలువ యుంటే, వాటిని ప్రభుత్వంవారు సీలు చేయ నవసరంలేదని ఇండియా ప్రభుత్వంవారు ఉత్తరువు పంపిరి. ఈ పనకు నిర్ణీత కాలంలో నెల గట్టుకపోగా, తిరిగి రాష్ట్ర ప్రభుత్వములు సీలు చేయును.

రిసైజన్సు క్లబ్ ప్రారంభోత్సవం

కాకినాడ, ఫిబ్రవరి 3:—

నిన్నసాయంకాలము అన్నదాన సమాజంలో శ్రీ గోపీచందుగారి అధ్యక్షతక్రింద రిసైజన్సు క్లబ్ ప్రారంభోత్సవం జరిగెను. సభకు శ్రీ చేవులపల్లి కృష్ణశాస్త్రి, పాలసుమ్మ పద్మరాజు, బి. కుటుంబశర్మ, వి. జి. కులకర్ని, బింజమూరి అనసూయ సీతాసోదరీమణులు, అనేకమంది విద్యార్థులు, కాలేజి లెక్చరర్లు, పురప్రముఖులు శ్రీ యం. వి. బి. క. రంగాచార్లుగారు విచ్చేసిరి.

శ్రీ యం. వి. శాస్త్రి సభికుల నందరిని ఆహ్వానిస్తూ రిసైజన్సు క్లబుయొక్క ఉద్దేశ్యాలను గురించి, దాని అవశ్యకతను గురించి విపులంగా మాట్లాడెను.

శ్రీ గోపీచందుగారు మాట్లాడుచూ సంఘాన్ని బట్టి సారస్వతం మారాలనీ, భావవిప్లవం కావాలనీ, రచయితలు తమ కర్తవ్యాన్ని గుర్తించి యిందుకు తోడ్పడాలనీ, భౌతికవాదం, భౌతికదృష్టికి వున్న లేదానను విపులంగా విశదీకరించిరి.

తరువాత దేవులపల్లి కృష్ణశాస్త్రిగారు అధ్యక్షుని భావాలతో ఏకీభవిస్తూ యీఉద్యమానికి తోడ్పడతానని చెప్పిరి.

వి. జి. కులకర్ని గారు మాట్లాడుచూ 'మనం ఇరవైయో శతాబ్దంలో వున్నా పాశ్చాత్యులు 15 వ శతాబ్దంలో సంపాదించిన విజ్ఞానాన్ని యింకా సంపాదించలేక పోయామనీ, శాస్త్రీయదృక్పథం కావాలనీ హెచ్చరించిరి.

శ్రీ ఈమని శంకరశాస్త్రిగారు వీణావాద్యంతోను, సోదరీమణులు అనసూయ సీతగానంతోను సభికులను ఆనందపరచిరి.

ఆంధ్రవిశ్వవిద్యాలయం

బైయోకెమిస్ట్రీ రీడర్‌షిప్‌కు అంధ్రేతరుల నియామకం

మద్రాసు, ఫిబ్రవరి 6:—

తూర్పుగోదావరిజిల్లాబోర్డువారు బైయోకెమిస్ట్రీలో రీడర్ షిప్‌ను ఏర్పాటుచేయు నిమిత్తం ఆంధ్రవిశ్వవిద్యాలయమునకు ప్రతి సంవత్సరం కొంత విరాళము నొసగుచున్నారు.

ఇటీవలవరకూ డా॥ కె. వి. గిరిగారు బయోకెమిస్ట్రీ రీడర్‌గా వుంటూవున్నారు. వారు గతసంవత్సరం ఉద్యోగమును మానివేసి వెళ్లిరి. ఇప్పటివరకూ ఆ పదవికి ఎవ్వరూ నియమింపబడలేదు. గతమాసంలో జరిగిన సిండికేటు సమావేశంలో యస్. రంగస్వామి అయ్యంగారిని నియమింప నిర్ణయించినట్లు తెలియుచున్నది. కాని, ఆంధ్రవిశ్వవిద్యాలయము నందే విద్య నభ్యసించి, గత అయిదారు సంవత్సరములుగ ఈ శాఖయందే పని చేయుచూ, అన్నివిధాల అర్హులైన ఆంధ్రులు ఉండగా, అర్హతలేక, సర్వీసులో జూనియర్‌గా వున్న ఆంధ్రేతరుని నియమించుటకు కారణం దురదృష్టం. తూర్పుగోదావరిబోర్డువారు విరాళముల నొసగుచున్నప్పుడు సాధ్యమైనంతవరకు ఆంధ్రులనే ఆ పదవికి నియమింపవలసిందని కోరియుండెనట. వారికోర్కెను మన్నించక, అర్హులను ఆంధ్రులకవకాశమివ్వక, ఇట్లు చేయుటలో విశ్వవిద్యాలయంవారి విధానము విస్మయము కల్గించుచున్నది. నియామకం అమలుజరుగుటకు పూర్వమే సిండికేటువారి అన్యాయమును సరిచేయరుదురా? లేక ఆంధ్రవిశ్వవిద్యాలయములో ఆంధ్రులకిట్టి అన్యాయము జరుగుచుండవలసినదేనా? ఉపాధ్యక్షులీ విషయమై యథార్థస్థితిని బహిరంగముగ తెలిపెదరా?

(ఒక విలేఖరి)

మేయరు ఎన్నిక

మదరాసు, ఫిబ్రవరి 3:—

మదరాసు మేయరు ఎన్నికకు ప్రస్తుత మొక సంప్రదాయం అమలుపరుచుచున్నది. బ్రాహ్మణులకు, బ్రాహ్మణేతరులకు, క్రైస్తవులకు, మహమ్మదీయులకు, నిమ్న జాతులవారు ఒకరితరువాత నొకరు వరుసగా మేయరుగ ఎన్నుకొనబడవలెనని యిప్పటి ఆచారము. దీనిని మార్చవలెనని సూచనలు వచ్చినందున, నిన్న సాయంకాలం కార్పొరేషను సభ్యులు సమావేశమయి, తమ నిర్ణయం శాసనరూపేణ ఒక ఉపసంఘమును నియమించిరి. ఆ ఉపసంఘం వెలరోజులలోగా నివేదించును.

కాయగూరల విత్తనాలు

మదరాసునగరం, కోయంబతూరు, తిరుచినాపల్లి, పుంగ్లలోను చుట్టుపట్లను, కాయగూరల పంట పుష్కలంగ చేయుటకు ఒక యేడాదివరకు సిబ్బందిని ప్రభుత్వంవారు నియమించియుండిరి. మరి కొన్ని స్థలాలలో కూడ యిపుడు ప్రత్యేక సిబ్బందిని నియమించిరి. విత్తనాలు యిచ్చుటకై మదరాసులో ఒక డిపోను స్థాపించిరి. ప్రత్యేక వ్యవసాయ డిమాంస్ట్రేటరులు అక్కడ పనిచేయుదురు. నగరంలో సాలుసరి 60,000 పొట్లాల విత్తనాలు విక్రయించబడును. పొట్లము 0-3-0 లకు విక్రయించబడును.

వెంకటరంగయ్యగారికి విద్యార్థుల సన్మానము

గుంటూరు, ఫిబ్రవరి 3:—

నిన్నసాయంకాలము ఆంధ్రవిశ్వవిద్యాలయ భవనములో ఆంధ్రవిశ్వవిద్యాలయ చారిత్రక, ఆర్థిక, రాజకీయ సంఘపు విద్యార్థులు, సభ్యులు ఇటీవల తమపనినుండి విరమించిన శ్రీయుత మామిడిపూడి వెంకటరంగయ్యగారికిని, వారిసతీమణికిని సత్కారసన్మానమొసంగిరి.

"లేనీటి" వింజైన తర్వాత, స్త్రీ విద్యార్థినులు 'నాట్యము'లో "బాబా" ప్రదర్శనములో పాల్గొనిరి.

ఈ సంఘపు విద్యార్థి అధ్యక్షుడు శ్రీయుత మామిడిపూడి వెంకటరంగయ్యగారికి సన్మానపత్రమును సమర్పించిరి. 'రజతపాత్ర'మును సమర్పించబడెను. బి. హెచ్. సూర్యనారాయణమూర్తి (విద్యార్థి) మాట్లాడుచు శ్రీయుత మామిడిపూడి వెంకటరంగయ్యగారిమీద విద్యార్థులకు గల గౌరవము, అఖండప్రేమను తెల్పుచు ప్రశంసనీయమైన వాక్యములను చెప్పారు. సిండికేటువారు శ్రీయుత మామిడిపూడి వెంకటరంగయ్యగారికాలమును పొడిగించనందుకు వారిని నిరసించుచు మాట్లాడారు.

ఈ సమయమున ప్రిన్సిపాలు భగవంతముగారు విద్యార్థులు శ్రీ రంగయ్యగారు చూపినమార్గము నవలంబించి, వారికిని విశ్వవిద్యాలయమునకును కీర్తితేవలెనని కోరిరి.

శ్రీయుత మామిడిపూడి వెంకటరంగయ్యగారు, వారిసతీమణిగారు ఈ గౌరవమునకు విద్యార్థులకు తమ హృదయపూర్వకములగు దీవనల నొసగుచు, తాము విద్యార్థిలోకమును ఎప్పటికిని మరవమనియు తమచేతనైనంత మాత్రము ఎల్లప్పుడు విశ్వవిద్యాలయమునకు, విద్యార్థిబృందమునకు సేవచే సెదమని చెప్పారు. వందనముతో సభముగిసెను.

బందరులో ఏ. ఆర్. పి. రద్దు

బందరు, ఫిబ్రవరి 3:—

బందరు ఫిబ్రవరిలో 1 వ తేదీనుండి ఏ. ఆర్. పి. సర్వీసు రద్దు అయినది. మంట బార్పేశాఖమాత్రం పనిచేయుచుండును.

పిఠాపురంకుమార రాజా రాజీనామా

మద్రాసుప్రభుత్వ ప్రకటన

మదరాసు ప్రభుత్వంవారు యిట్లు ప్రకటించుచున్నారు—:

కుమారరాజా ఆర్. బి. ఎం. జి. రామారావుగారు (పిఠాపురం) ఎ. ఆర్. పి. ఉద్యోగంనుండి రాజీనామా నిచ్చుటకు, ప్రభుత్వంవారి పై ఖరియే కారణమని ప్రజలకు ప్రకటించుట అవసరంగా నెంచిరి. ఆ పైఖరి ఏమో చెప్పలేదు. వారు ఎ.ఆర్.పి పనుల కుపయోగించుచున్న మూడు కారులలో నొకదానికి టైరులు నిరాకరింపబడుటయే, కారణ మని వారు చెప్పలేరు. ఒక కారు కన్న ఎక్కువ ఉండుట అవసరమని ఎన్నడును అంగీకరింపబడలేదు. ఇంతకన్న యెక్కువ తిరుగవలసియున్న ఫీల్డ్ ఇంజనీరుకే రెండోకారుకి టైర్లు నిరాకరింపబడినవి. కుమారరాజాగారు వార్డుమగ చిన్న ప్రాంతంలో చేయవలసిన పనులు మిగతా రెండుకార్లతో జరుపవచ్చును. కనుకవారికి కార్లు ఒసంగబడలేదు. ఇపుడు మోటారు కారు టైర్లు గిరాకికి తగినన్ని సరఫరా కావటంలేదు. కావున వీరికి మూడోకారుకి టైరులు యిచ్చినచో, ఒకే కారుగల యింకొకరికి తగ్గిపోవును.

బెజవాడ ముతామేస్త్రీ పనివారల సంఘం

బెజవాడ ముతామేస్త్రీ పనివారల సంఘమువారు సైదు అప్పలస్వామిగారి అధ్యక్షతను సమావేశమై నూతన సంవత్సరమునకు రాంబిళ్లపైడు అప్పలస్వామిగారు అధ్యక్షులుగను, తమ్మిన కన్నయ్యగారు ఉపాధ్యక్షులుగను బడిపిన కనకయ్య, ఇల్లాళ్ల రామలింగార్లు కార్యదర్శులు పిళ్ళా వెంకటనరసయ్యగారు తిరిగ్గుమించిన కార్యదర్శిగను పిళ్ళా అప్పలస్వామి కోశాధిపతిగ ఎన్నుకొనబడిరి.

యర్రగుంట్ల పంచాయతీ బోర్డు

అనంతపురంజిల్లాలో యర్రగుంట్ల పంచాయతీ బోర్డును ప్రభుత్వంవారు రద్దుచేసిరి.

గ్రంథ నిషేధం

లండనులో ప్రచురింపబడిన "1905 సం॥ విప్లవము" అను గ్రంథమును ఇండియాలో నమ్మకమును ప్రచురింపరాదు. తన్నుమాచేయు రాదని ప్రభుత్వంవారు ప్రకటించిరి.

శ్రీరాగళం ప్రాంతాల రేషనింగు

విశాఖపట్నం జిల్లాయందు యీ దినవారిని ఆ ప్రాంతాల రేషనింగు ఆఫీసరులుగ ప్రభుత్వంవారు నియమించి, ఫిబ్రవరి 1 వ తేదీ నుండి బియ్యం రేషనింగు అక్కడ అమలు జరుగునని ప్రకటించిరి. పి. వి. రామారావుగారు శ్రీకాకుళం ప్రాంతం కి. రంగయ్య పంతులుగారు భీమునిపట్నం, ఎ. కోటిలింగంగారు అనకాపల్లి.

కాసినో ముట్టడి పూర్తిఅయింది

నాజీ తిరుగుదాడులు నిరుపయోగమైనాయి

అల్జీర్సు, ఫిబ్రవరి 5:—

కాసినోనగర పరిసర ప్రాంతములలోను, కాసినోనగరమునకు ఉత్తరముగా నున్న పర్వతములలోను యుద్ధం అతి భయంకరంగా జరుగుచున్నది. కాసినోను కాపాడుకోవలెనని జర్మనులు టూరువిడిజనులను ఎక్కువగా ప్రయోగిస్తున్నారు.

ఇప్పుడు కాసినో నగరవీధులలో సంకుల సమరము జరుగుచున్నది.

కాసినోకు ఉత్తరంగా ఉన్న పర్వతములవద్ద జర్మనులు తిరుగుదాడులు జరిపిరి. కాని తిరిగి వెనుకకు తరిమివేయబడిరి. మన్నా పర్వతమునకు దక్షిణంగా అమెరికను సేనలు కొద్దిగా ముందుకు పోయెను. నజోలా పర్వతమునకు తూర్పువైపున జర్మనులు తిరుగుదాడి చేసిరికాని అచటనే వెనుకకు తరిమివేయబడిరి. గారిగ్లియానో రంగములో బ్రిటిషుసేనల ఒత్తిడి ఎక్కువగా నున్నది. కాసినోపోక్షికి వాయవ్యంగా 3 మైళ్లలో నున్న 2300 అడుగుల ఎత్తుగల కీస్సిలో పర్వతమును యీ బ్రిటిషు సేనలు ఆక్రమించెను. ఇక్కడకూడా జర్మనులు పట్టుదలగానే పోరాడుచున్నారు.

రోమునగరానికి సమీపంగా ఆంజియో ప్రాంతాలనుంచి విజృంభించుచున్న మిత్రసేన కాస్త్రోనిటోకు ఉత్తరంగా ఉన్నది. ఆంజియో సముద్రతీరంవద్ద 1500 మంది ఇటాలియనుసైనికులు పైదీలుగాపట్టుకొబడికి కాంపోలియోను అను పట్టణము కారోలిటాకు 5 మైళ్లు ఎనవ నున్నది. కాంపోలియోనుపరిసరములందు గత రెండు దినముల నుండియు పోరాటం జరుగుచున్నది. మిత్రసైనికశ్రేణిలో ఏప్రదేశం భేద్యంగా ఉన్నదో జర్మనులు పరీక్షించి చూస్తున్నారు.

కాసినోనగరంమీదకు అమెరికను ఫిరంగులు నిరంతరముగా ఫిరంగులను కాల్చుచున్నవి. కాసినోమీదకు నిమిషమున కొక ఫిరంగిగుండును అమెరికనులు కాల్చుచున్నారు. ఎగువనున్న మిత్రసేనలతో కాసినోకు దిగువనున్న మిత్రసేనలు కలిసికోవలెనంటే కాసినో జారి పోవలెను. అందుకొరకై మిత్రసేనలు ప్రయత్నిస్తున్నాయి

ఇండియా, ఆఫ్రికా వర్తకసమస్య

చర్చించుటకు తూర్పుఆఫ్రికా రాయబార ఆగమనం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4:—

తూర్పు ఆఫ్రికా సుడాన్ ప్రభుత్వాల తరఫున ఒక రాయబారం ఇండియాకు వచ్చెను. ఇండియా ఆఫ్రికాదేశాల మధ్య వర్తకము గూర్చి ఇండియా ప్రభుత్వంతో చర్చించుటకు యీ రాయబారం వచ్చియున్నది. ఇండియాప్రభుత్వ ప్రతినిధులను యీదేశం వారు కలిసికొనగలరు. ఇండియా ప్రభుత్వ ప్రతినిధులకు సలహాలొసగి సహాయపడుటకు ప్రభుత్వంవారు సర్ పురుషోత్తమదాస్ ఠాకూర్దాస్ శ్రీ కస్తూర్భాయి లాల్‌భాయిగార్లను అనధికార సలహాదారులుగా నియమించియున్నారు.

యూక్రేనుకు విదేశాంగ కార్యదర్శి

మాస్కో, ఫిబ్రవరి 5:—

కొత్తసోవియటు రాజ్యాంగ విధానము ననుసరించి యూక్రేను రిపబ్లికునకు కోస్త్రిచుక్కుగారు విదేశాంగ కార్యదర్శిగా నియమింపబడిరి.

చిత్తూరు తాశీల్దార్ లంచం కేసు

జిల్లాకలెక్టరు సాక్ష్యం

చిత్తూరు, ఫిబ్రవరి 5:—

నిన్నటిదినం చిత్తూరు ధాన్యం కంట్రోలు తహశీల్దారు లంచం పుచ్చుకున్నాడన్న కేసు విచారణలో జిల్లా కలెక్టరు చెట్టులేకుగారు సాక్ష్యమిచ్చిరి. పోలీసువారు చేసిన పన్నాగం విషయమై తమ సాక్ష్యం ఇప్పుడు ఏ విధంగా తెలుస్తూ వచ్చిందీ, తరువాత ధాన్యం కంట్రోలు తహశీల్దారు వారింటికి జిల్లా సూపరింటెండెంటుగారి కారులో వెళ్ళిన విషయం, వారింటి సోదా విషయాలూ అన్నీ తెల్పినారు.

శ్రీ॥ శ్రీ॥ అనసూయా త్రిపురసుందరరావుగారి బంధువులకు, తంజావూరు జెయిలులోనున్న గుంటూరు రాజకీయ ఖయిదీలు రూ 51లు పంపారు.

మదరాసు రేడియో

7-2-1944 సోమవారం

(వి. యు. యం. 211 మీటర్లు.) ఉద. 8-30; మ. 1-0 కే. అక్కాజీరావు (వీణ) 1-40 రికార్డులు. 2-10 యస్. ఆర్. వెంకటేశన్. 2-30 హైస్కూళ్లకై ప్రసారం. 3-0 రికార్డులు. సా. 5-30 దమయంతి నటరాజన్. 6-40 జంత్రసమ్మేళనం. 7-0 యస్. ఆర్. వెంకటేశన్. 8-0 "పీస్యా నారాయణరావు" తెలుగునాటకం. 8-30 రికార్డులు. 8-45 దమయంతి నటరాజన్. 10.0 సుబ్రహ్మణ్యపిళ్ల నాగస్వరం రికార్డులు.

మదరాసు 2. ఉ. 7-40; మధ్యా. 2-5 తెలుగులో వార్తలు. సా. 7-0 విజయకంకణములు. అమెరికా నైపుణ్యం (తెలుగు ప్రసంగం) 7-10 గ్రామీయులకై తెలుగులో ప్రసారం.

8-2-1944 మంగళవారం

(